# రష్యా కంపెనీతో స్పేస్‌నెట్ ఒప్పందం

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తూ, ఎన్ఎస్ఈలో నమోదైన కంపెనీ స్పేస్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా, రష్యాకు చెందిన మోడరన్ ఫ్యూయల్ టెక్నాలజీస్‌తో కలిసి మనదేశంలో ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ న్యాచురల్ గ్యాస్) ప్రాజెక్టులు చేపట్టనుంది.

Published : 01 Aug 2024 02:03 IST

## ఎల్ఎన్‌జీ ప్రాజెక్టుల నిర్వహణకు సంయుక్త సంస్థ ఏర్పాటు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తూ, ఎన్ఎస్ఈలో నమోదైన కంపెనీ స్పేస్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా, రష్యాకు చెందిన మోడరన్ ఫ్యూయల్ టెక్నాలజీస్‌తో కలిసి మనదేశంలో ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ న్యాచురల్ గ్యాస్) ప్రాజెక్టులు చేపట్టనుంది. దీని కోసం ఒక సంయుక్త సంస్థను ఏర్పాటు చేస్తారు. ఈ సంయుక్త సంస్థలో స్పేస్‌నెట్‌కు 25% వాటా ఉంటుంది. మొదటి దశలో మనదేశంలో 20 ఎల్ఎన్‌జీ గ్యాస్ స్టేషన్లు/ ఇంధన విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలనేది ప్రణాళిక. ఎల్ఎన్‌జీ గ్యాస్ స్టేషన్ల సంఖ్యను రెండో దశలో 180కి పెంచుతారు. భారీ వాణిజ్య వాహనాలకు ఎల్ఎన్‌జీ 'రెట్రోఫిట్టింగ్' కార్యకలాపాలనూ చేపడతారు. మనదేశంలో ఈ సంయుక్త సంస్థ చేపట్టే ప్రాజెక్టులకు రష్యా బ్యాంకు నుంచి రుణసదుపాయం లభిస్తుందని స్పేస్‌నెట్ వెల్లడించింది. సత్వర అభివృద్ధి సాధిస్తున్న మనదేశంలో వచ్చే 10-15 ఏళ్ల పాటు ఇంధన గిరాకీ గణనీయంగా పెరుగుతుందని అంచనా. అదే సమయంలో 'క్లీన్ ఎనర్జీ'కి ప్రాధాన్యం అధికమవుతోంది. ఎల్ఎన్‌జీ లభ్యత పెంపొందించేందుకు, తాము చేపట్టే ప్రాజెక్టులు దోహదపడతాయని స్పేస్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రకాష్ దసిగి, మోడరన్ గ్యాస్ జనరల్ డైరెక్టర్ అలెగ్జాండర్ సోరోకిన్ వివరించారు. బొగ్గు, పెట్రోలియంతో పోల్చితే సహజ వాయువు వినియోగం ద్వారా కాలుష్యాన్ని 30-40% తగ్గించొచ్చని పేర్కొన్నారు. తక్కువ కార్బన్ గల హైడ్రోజన్ ఉత్పత్తికి ఎల్ఎన్‌జీ వీలుకల్పిస్తుందని అన్నారు. 2022లో 20.79 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీని మనదేశం దిగుమతి చేసుకుంది. భవిష్యత్తులో ఎల్ఎన్‌జీ దిగుతులు ఇంకా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లాల వార్తలు

తెలంగాణ జిల్లాల వార్తలు

తాజా వార్తలు (Latest News)


సభలో మహాభారత కథలు చెప్పడం ఫ్యాషన్‌గా మారింది: లోక్‌సభ స్పీకర్


ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలపై అసెంబ్లీలో కలకలం.. సభ నుంచి భారాస వాకౌట్


పైరసీలతో ఏడాదికి రూ.20 వేల కోట్లు నష్టం: ఆప్ ఎంపీ


ఉపాధ్యాయులే మా ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు: సీఎం రేవంత్‌రెడ్డి


రైల్వేలో బేబీ బెర్తులు: కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్


'హ్యాట్రిక్‌కు ఇంకొక్క అడుగే..': 25 మీ. పిస్టల్ పోరులో ఫైనల్‌కు మను బాకర్

మరిన్ని